టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 29 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 346 | పేజీలు 06 | వెల : 6/-


# పార్లమెంట్‌కు నీట్ సెగ

- నిగ్గు తేల్చాల్సిందే అంగీకరించని మోడీ సర్కార్
- చర్చకు పట్టుపట్టిన ప్రతిపక్షాలు
- ఉభయ సభల్లో వాయిదాల పర్వం
- సభలో మాట్లాడుతుండగా రాహుల్ మైక్ కట్



న్యూఢిల్లీ : నీట్ పేపర్ లీక్ అంశం పార్లమెంట్‌ను కుదిపేసింది. ఈ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్ష ఇండియా ఫోరం సభ్యులు డిమాండ్ చేయడంతో శుక్రవారం ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో కూడా ఇదే తీరు కనిపించింది. ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రారంభం కాగానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ చర్చను లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించిన వెంటనే ప్రతిపక్షాలు సభలో నీట్ అంశాన్ని లేవనెత్తాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చను నిలిపివేసి.. నీట్ పరీక్షపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాలని పట్టుబట్టాయి. నీట్ పరీక్షలపై సభలో చర్చించాలని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇరు వైపుల నుంచి విద్యార్థులకు సందేశం ఇవ్వాలని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల వైపు నుంచి నీట్ పరీక్షపై విద్యార్థులకు తెలియజేస్తామని రాహుల్ అన్నారు. నీట్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం చేపట్టడానికి ముందు ఎటువంటి వాయిదా తీర్మానాలను స్వీకరించరని తెలిపారు. కానీ ప్రతిపక్ష ఎంపీలు మాత్రం తమ పట్టువీడలేదు. నీట్‌పై చర్చ చేపట్టాల్సిందే అంటూ నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో సభను 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. ఆ తరువాత తిరిగి సభ ప్రారంభమైనప్పటికీ ఎలాంటి మార్పూ లేదు. ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు.

రాజ్యసభలోనూ.. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. నీట్ అంశంపై చర్చకు పట్టుబడుతూ ప్రతిపక్షాలు నినాదాలు చేశాయి. పేపర్ లీకేజీపై ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. ఈ నేపథ్యంలో చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తరువాత సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. అయినప్పటికీ చైర్మెన్ ధన్‌ఖర్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను చేపట్టారు. సభ్యులు ఆందోళన కొనసాగిస్తుండటంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. కాగా, నీట్ వ్యవహారంలో ప్రభుత్వ తీరును కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ తప్పుబట్టారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రతిపక్ష ఇండియా ఫోరం సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారని, ఇక తాను క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ నోటీస్ ఇచ్చానని ఆయన పేర్కొన్నారు. అయితే వీటిపై చర్చ జరగకపోవడం విచారకరమని అన్నారు. ఇక దేశంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీతో యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ దీపిందర్ సింగ్ హుడా ఆందోళన వ్యక్తం చేశారు. హర్యానాలో అత్యధికంగా పేపర్ లీక్ కేసులు వెలుగు చూశాయని చెప్పారు.నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకైతే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతల నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. తాము ఈ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చకు లేవనెత్తితే మైక్‌ను స్విచ్చాఫ్ చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేత మైక్‌ను నిలిపివేయడంతో ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తికి లోనై ప్రభుత్వ తీరును తప్పుపట్టారని చెప్పారు. కీలకమైన నీట్ అంశంపై సభలో చర్చ జరగాలని తాము పట్టుబట్టామని ఆయన పేర్కొన్నారు.





# కంప్రెషర్ పేలి ఐదుగురు మృతి

- సౌత్ గ్లాస్ పరిశ్రమలో భారీ ప్రమాదం
- 15 మందికి గాయాలు
- అంతా వలస కార్మికులే..
- ముక్కలు ముక్కలుగా కార్మికుల శరీర భాగాలు
- రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలో ఘటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సౌత్ గ్లాస్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో శుక్రవారం భారీ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ శివారులో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సౌత్ గ్లాస్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. శుక్రవారం వారంతా కంప్రెషర్ గ్లాసులను ఒక క్రమ పద్ధతిలో అమరుస్తున్నారు. కంప్రెషర్‌కు డోర్ లాక్ పడక.. ప్రెజర్ ఎక్కువ కావడంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో బీహార్ రాష్ట్రానికి చెందిన చిత్తరాంజన్(25), రాం ప్రకాష్(45), రావుకాంత్(25), రోషన్(36), ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాం ఆశిష్(20) అక్కడికక్కడే మృతిచెందారు. శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా తెగి పడి ఎవరినీ గుర్తుపట్టలేని విధంగా మారింది. సుమిత్, సుబోధ, మంటుకుయా, గోవింద్, కార్తీక్, సుజాత, నేలమ్మా, రోషన్‌తోపాటు సుమారు 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని షాద్‌నగర్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. శంషాబాద్ డీసీపీ రాజేష్, షాద్‌నగర్ ఏసీపీ, ఇతర పోలీసు సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.

# కాంగ్రెస్‌లోకి కాలె యాదయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యే లు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండగా ఈ క్రమంలోనే శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఢిల్లీ లో సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌లో ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరడంతో శాసనసభలో సభ్యుల బలం 72కు చేరింది. ఈ మేరకు ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, యాదయ్యకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఫోకస్ పెడుతూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేకుండా బిఆర్ఎస్ ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకునేందుకు రేవంత్ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు సమాచారం. ముందుగా దానం నాగేందర్ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరగా ఆ తర్వా త భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ తర్వాత బిఆర్ఎస్‌లో సీనియర్ నేత స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పుకొని, వరంగల్ ఎంపిగా తన కుమార్తె కడియం కావ్యకు టికెట్ ఇప్పించుకుని గెలిపించుకు న్నారు. వారం రోజుల క్రితం బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచా రం శ్రీనివాస్ రెడ్డి హస్తం గూటికి చేరారు. పోచారం పార్టీలో చేరిన రెండు రోజుల తరువాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తు తం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకోవడం విశేషం.

# రెట్టించిన ఉత్సాహంతో పనిచేద్దాం

- మెరికల్లాంటి నేతల్ని తయారుచేద్దాం
- తెలంగాణ కలలను నెరవేర్చేది మనమే
- నాయకులకు కేసీఆర్ దిశా నిర్దేశం
- ఎర్రవల్లిలో నేతలతో సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పార్టీ నుంచి పోయి దొంగలల్ల కలుస్తున్న నాయకుల గురించి ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. సమైక్యవాదులతో కలబడి నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు లెక్కనే కాదని పేర్కొన్నారు. ఒక్కరుపోతే పదిమంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుతుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కోరుట్ల, జగిత్యాల పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్‌రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మత్‌షిండే, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ వసంతసురేశ్, పెద్దపల్లి నేత ఉష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తన వృత్తిని కొనసాగిస్తూనే ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, వారి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తాత్కాలిక ఒడిదొడుకులు, ఎన్నికల ఫలితాలు పార్టీకి కొత్తకాదని చెప్పారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో చేరుకోవాల్సిన మైలురాళ్లు ఇంకా చాలా మిగిలే ఉన్నాయని తెలిపారు. 'తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, కలలను నెరవేర్చగలిగే అవగాహన మనకు మాత్రమే ఉన్నది' అని చెప్పారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ సమస్యల లోతును పట్టుకోగలిగి పరిష్కరించగలిగే సత్తా ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదని పేర్కొనన్నారు. 'నాడు మనం ఉద్యమంలో దిగినప్పుడు మనతో ఎవరున్నారు? ఆనాడైనా, ఈనాడైనా నాయకులను తయారు చేసుకునేది పార్టీనే' అని స్పష్టం చేశారు. 'మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగలల్ల కలిసిండు. బాధ పడేదేమీలేదు. ఆయనను తయారుచేసింది పార్టీనే. అంతకన్నా మెరుగైన నాయకత్వాన్ని పార్టీ తయారుచేసుకుంటది' అని స్పష్టం చేశారు. నెరవేరాల్సింది ఎంతో ఉంది. 'మనం రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకోసం ఇంకా బాగా పనిచేయాల్సి ఉంది' అని పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రజలు అవకాశమివ్వడంతో గత పదేండ్లు చిత్తశుద్ధితో, రాజీపడకుండా ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా అడుగులు వేశామని గుర్తుచేశారు. ఈ ప్రయాణంలో ప్రజల మన్ననలు కూడా పొందామని పేర్కొన్నారు. 'కుల మతాలకు అతీతంగా పని చేస్తూ వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు వంటి అనేక మౌలిక వ్యవస్థలను మెరుగుపరుస్తూ అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం చూపినం. కుల వృత్తులను బాగుచేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినం' అని వివరించారు. ప్రజాస్వామ్యంలో కొన్నిసార్లు అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు బోల్తాపడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఎన్నికల్లో జరిగింది అదేనన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడొద్దని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 'అధికారం ఉంటేనే పనిచేస్తామనే పద్ధతి కాదు. మనం ఏ హోదాలో ఉన్నా ప్రజలకోసం పని చేయాల్సిందే. అంతిమ లక్ష్యం తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి మాత్రమే' అని వివరించారు. తెలంగాణలో ఇంకా నెరవేరాల్సిన ప్రజల కలలను మాత్రమే నిజం చేయగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

## కేసీఆర్ ఆత్మీయ సమావేశాలకు 3 రోజుల బ్రేక్

పదిహేను రోజులుగా అధినేత కేసీఆర్‌తో వరుసగా కొనసాగుతున్న ఆత్మీయ సమావేశాలకు మూడు రోజులపాటు విరామం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఎన్నికల అనంతరం ఇప్పటికే పలు దఫాలుగా ముందస్తు సమాచారంతో పార్టీ కార్యకర్తలు, నేతలు అధినేతను కలుస్తున్నారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లికి వస్తున్న ప్రజలతో గంటల తరబడి నిలబడి పేరుపేరునా పలకరించి కేసీఆర్ వారి యోగక్షేమాలు ఆరా తీస్తున్నారు. కేసీఆర్ ఆరోగ్యం, విశ్రాంతి, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ వంటి అంశాలపై వివిధ వర్గాలతో చర్చించే అవకాశం ఉండడంతో మూడు రోజులపాటు ఆత్మీయ సమావేశాలకు విరామం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. సమావేశాలు మళ్లీ ఎప్పటి నుంచి నిర్వహించేది, ఏయే నియోజకవర్గాల నుంచి పార్టీ నేతలు రావాలన్న విషయమై త్వరలోనే వెల్లడిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

## సెల్ఫీలకు పోటీపడుతున్న శ్రేణులు

అధినేత కేసీఆర్‌తో ఫొటోలు దిగేందుకు పార్టీ శ్రేణులు పోటీపడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్‌తో ఫొటో తీసుకునేందుకు దాదాపు రెండు గంటల సమయం పడుతున్నది. నియోజకవర్గాల వారీగా పార్టీ శ్రేణుల యోగ క్షేమాలను కేసీఆర్

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
29-06-2024
2

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల: జూన్ 28**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఘోర పరాభవాన్ని ఎదుర్కొన్న బీఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతూ అధినేత కేసీఆర్‌కు వరసగా షాకులిస్తున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ లో చేరారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ కూడా హస్తం పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఉన్నారు.

## ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కరించాలని సూపరింటెండెంట్ కు వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సర్వే చేస్తున్న సందర్భంగా వచ్చిన సమస్యలపై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ కు ఐద్వా జిల్లా కమిటీ తరఫున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన కనీస మెడిసిన్ సదుపాయాలు లేవని, అందులో ముఖ్యంగా డోలోఫర్, పాన్ టాప్ రాంటాప్,ట్రోమడైల్ చిన్న పిల్లలకు జలుబు, దగ్గు, జ్వరానికి ఇవ్వాల్సిన సిరప్ లు కూడా లేవని తెలిపారు. అంతే కాకుండా గర్భిణీ స్త్రీలకు సంబంధించి స్కానింగ్ సెంటర్లో తప్పుడు రిపోర్టులు రావడం వారికి రక్తస్రావం అవుతున్నప్పటికీ కూడా నిర్లక్ష్యం వహించడం వల్ల నిరుపేదలు భయప్రాంతులకు గురై డిశ్చార్జ్ చేయకుండానే ప్రవేట్ హాస్పిటల్ లోకీ వెళు తున్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బంది వచ్చిన పేషెంట్స్ తో దురుసుగా ప్రవర్తించడం వల్ల వచ్చిన రోగులు నిరాశ పడతా ఉన్నారన్నారు. అలాగే హాస్పటల్లో మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా లేవని, ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా చెత్త ఉండడం వల్ల ఆస్పత్రిలోకి రాగానే ఒక రకమైన వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు అనుకూల విధంగా వైద్యాన్ని అందించాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. లేదంటే హాస్పటల్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఐద్వా మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సుజాత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఏ. అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు కే. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాములవారి లింగోటం గ్రామ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ గా ఆకుల పద్మ



**టైమ్స్ అప్ వార్త – చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు జరిగాయి పాల సంఘం చైర్మన్ గా ఆకుల పద్మ సభ్యులుగా గోరుకంటి దుర్గమ్మ పల్చ పద్మమ్మ బాదరాజు అండాలు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులు రైతులు పాల్గొన్నారు

## అమ్మ పేరిట మొక్క మహోత్సవంలో పాల్గొన్న భాజపా నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ**

శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా (ఏక్ పెడ్ మా కా నామ్ – అమ్మ పేరిట ఒక మొక్క) బీజేవైఎం ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం లో కార్యకర్తలకు మొక్కలు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదిన ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారని, నరేంద్ర మోదీ దిల్లీ లోని బుద్ధ జయంతి పార్కు లో ఒక రావి మొక్క ను నాటారనీ, అదే విధంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏక్ పెడ్ మా కా నామ్ – అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం పేరిట దేశ వ్యాప్తంగా ప్రతి బీజేపీ కార్యకర్త ఒక మొక్క నాటాలని పార్టీ సూచించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 35 వేళ బూత్ లలో ఒక్కో బూత్ కి 10 మొక్కల చొప్పున 3 లక్షల 50 వేళ మొక్కలు, వివిధ మోర్చాలు, మండల జిల్లా నాయకులు కలిపి మొత్తం 5 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నమని అన్నారు. ప్రతి కార్యకర్త మొక్క ను నాటిన తరువాత అమ్మతో కలిపి పోటో దిగాలని, ఆ లికార్యకర్త తల్లిని గౌరవించినట్లే ప్రకృతిని పోషించడం, ఈ కార్యక్రమం లో బాన్సువాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మండల అధ్యక్షులు ప్రకాష్ పటేల్ ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి మాక్కన్న యువ మొర్చ అసెంబ్లీ కన్వీనర్ రాజా గౌడ్ ప్రధాన కార్యదర్శి మక్కన్నా ,భజరంగ్, సురేష్ ,తదితరులు, పాల్గొన్నారు.

## పీవీ నర్సింహారావు సేవలు మరువలేనివి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

పీవీ నర్సింహారావు చేసిన ఎన్నటికీ మరులేనివని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ భవన్ లో పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు తో కలిసి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పీవీ నర్సింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ప్రజలకు చేసిన సేవలు, సంస్కరణలు ఎన్నటికీ మారువలేనివని, భూ సంస్కరణల ద్వారా అందరికీ భూమి అందాలని చూసిన కార్యక్రమం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్న సమయంలో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. ప్రజలు బాగుండాలంటే పాలకులు ఈ విధంగా వుండాలో అని సూచించిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన కొనియాడారు. పీవీ నర్సింహారావు ఆశయాలను, ఆలోచనలు యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ పీవీ నర్సింహారావుకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కేశ రాజు, సాయి కిరణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:**

భారతీయ జన్ సంగ్ వేవస్థాపనకులు బిజెపిడాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల సందర్భంగా బీర్కూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో ఏక్ పెడ్–మా కా నామ్ –అమ్మ పేరిట ఒక మొక్కలి అనే కార్యక్రమం నిర్వహించి, మొక్కలు పంపిణీ చేసి బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. గిరీష్ ,బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్,మండల ప్రధాన కార్యదర్శి యోగేష్, బిజెపి నాయకులు సాయి బాబా,వడ్ల బస్వరాజు,ఉప్పు శ్రీనివాస్, పండారి, సత్యనారాయణ, నవీన్,పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన అడ్వకేట్ చెరుకు శివకుమార్ గౌడ్



**టైమ్స్ ఆఫ్ వార్త – చౌటుప్పల్**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డు వాస్తవ్యులు బొల్లు రూపమ్మ కాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించారు. ఈ సందర్భంగా అడ్వకేట్,మునుగోడు నియోజకవర్గ ఏమ్మెల్యే అభ్యర్థి చెరుకు శివకుమార్ గౌడ్ శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తన వంతు సహాయంగా రూ.5000/–లను వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాండు,రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ..



**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ సహకారంతో నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కొండయ్య శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధనోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భవాని క్లబ్ అధ్యక్షులు సాయిబాబా, డీసీ కాట్రగడ్డ భారతి, శ్రీ లక్ష్మి, పళ్లెంపాటి శ్రీధర్, పావులూరి వెంకిటేశ్వర్ రావు, రాజు గౌడ్ పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణకై ప్రత్యేక మహాజన సభ

**టైమ్స్ అఫ్ వార్త – మాక్లూర్**

మాక్లూర్ కేంద్రములోగల వ్యవసాయ సహకార సంఘం లో,రైతుబంధు పతకం అమలుకై, సహాకారం సంఘ సభ్యుల అభిప్రాయం సేకరణకై, ప్రత్యేకమహాజనసభ నేడు అనగా,29- 06-2024.శనివారం ఉదయం గం9:30 నిముషాలకూ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున సంఘ సభ్యులు. డైరెక్టర్లు తప్పక హాజరు కావాలని మాక్లూర్ సొసైటీ చైర్మెన్ బూరోళ్ల అశోక్ తెలియ జేశారు.

## క్యాన్సర్ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించండి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**



క్యాన్సర్ వ్యాధి రాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, మంచి ఆహార అలవాట్లు పాటిస్తూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, ఏరియా సేవా అధ్యక్షురాలు ఏ సవితా మనోహర్ లు సూచించారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో కల సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గురువారం సింగరేణి యాజమాన్యం, హైదరాబాద్ కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి వారిచే సంయుక్తంగా నిర్వహిస్తున్న బెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ అవకాశాన్ని సింగరేణి మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల భార్యలు, తల్లులకు సింగరేణి యాజమాన్యం కల్పిస్తుందని, ఇది చక్కటి అవకాశమని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి వారు స్క్రీనింగ్ సంబంధించిన అధునాతనమైనటువంటి, అన్ని రకాల హంగులతో ఉన్నటువంటి ఏసీ బస్సును, నిష్ణాతులైన వైద్యులను, వైద్య సిబ్బందిని, టెక్నిషన్ల బృందం ఏరియా ఆసుపత్రికి రావడం జరిగిందని, నేడు సుమారు 90 నుండి 100 మందికి బెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బయట ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే కనీసం 10 వేల రూపాయలు ఖర్చు అవుతుందని, కానీ సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీనికి సింగరేణి యాజమాన్యానికి, సింగరేణి సిఎండి బలరాం కు, కంపెనీ డైరెక్టర్లకు, బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులకు, వైద్య సిబ్బంది ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ లక్షణాలు ముందుగా గుర్తించడం వలన క్యాన్సర్ కు సంబంధించిన వైద్యాన్ని పొందడానికి, వ్యాధిని నివారించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు ఉంటే వైద్యులకు తెలియజేస్తే, దానికి సంబంధించిన వైద్యం పొందడానికి సులువుతుందన్నారు. నోటి గర్భనిరోధకాలు ఎక్కువగా వాడటం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నందున వీలైనంతవరకు వాటిని తగ్గించుకొని, ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడానికి అందరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ఏసిఎంఓ డాక్టర్ ఉషారాణి, బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి వైద్య బృందం, ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్ల డిప్యూటేషన్లను విరమించుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–**



సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి నుండి మణుగూరు ఏరియా కు ఈపి ఆపరేటర్లను డిప్యూటేషన్ పై పంపించే ప్రయత్నాలను యాజమాన్యం వెంటనే విరమించుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఓసిపి మేనేజర్ వీరయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఏఐటీయూసీ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం ఈపి ఆపరేటర్లను బదిలీ చేయడం అన్యాయమని తెలిపారు. కేకే ఓసిపి లో ఇప్పటికే మ్యాన్ పవర్ తక్కువగా ఉన్నప్పుడు, ఈపి ఆపరేటర్లను ఇతర చోట్లకు ఏ విధంగా బదిలీ చేస్తారని ప్రశ్నించారు. కనీసం 60 మంది ఈపి ఆపరేటర్లు ఉండవలసిన ఓసిపి లో కేవలం 46 మంది మాత్రమే ఉన్నారని, ఈ విషయం అధికారులకు తెలియకపోవడం శోచనీయమన్నారు. ఇటీవలనే బదిలీపై ఓసిపి కి వచ్చిన ఈపి ఆపరేటర్లను జూనియర్ పేరిట ఇక్కడి నుండి బదిలీ చేయడం అన్యాయమని, కొంతమంది గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ నాయకులకు మేలు చేసేందుకే ఈ బదిలీలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్ణయాన్ని ఉపసంహరించకపోతే ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరు లక్ష్మణ్, ఓసిపి పిట్ కార్యదర్శి సాంబయ్య, నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-06-24)ff_times of varha main (13-2).qxd 6/29/2024 6:21 AM Page 3



# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలి

**వైద్యాధికారుల సేవల గురించి రోగులతో ఆరా**

**పశువైద్యాధికారులు సమయపాలన పాటించాలి**

**జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





జిల్లాలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం వెల్దుర్తి మండల తాహాసిల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పశు వైద్య కేంద్రంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు సూచనలు,సలహాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక కార్యా చరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు.ఆమేరకు మండల తహ సిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం ఆదేశించారు.అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో 100 దర ఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి పరిష్కార దిశగా సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని మందుల కొరత లేకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు ఎలా చూస్తున్నారు ఏ విధమైన మందులు ఇస్తున్నారు ఎలా సమయపాలన పాటిస్తున్నారు సదుపాయాలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసు కున్నారు. పలు రికార్డులు మందులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం ను పరిశీలిస్తూ పశువులు రోగాల బారిన పడకుండా కాపాడాలని పశువైద్యాధికారులు సమయపాలన పాటించాలన్నారు. ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో పలు రకాల మందులను పరిశీలించారు. పశువైద్యాధికారుల హాజర నమోదును పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తులసి రామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శుక్రవారం మండలంలోని వెంకటాపూర్, పొన్నారం, మామిడి గట్టు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనుల్లో భాగంగా డ్రై డే నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచిస్తూ, టైర్లలో, కొబ్బరి బోండాలలో, ఇతరేతర వాటిలో నీరు నిల్వ లేకుండా తొలగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేట తెలంగాణ రాష్ట్ర నేతలను సన్మానించిన వ్యాయామ ఉపాధ్యాయులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ అప్గ్రేడేషన్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన పేటా టి ఎస్ సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వర రావు, అధ్యక్షుడు రాఘవ రెడ్డిని వివిధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయ నేతలు ఘనంగా సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రేడేషన్ బాధ్యతను తమ భుజస్కందాల పై వేసుకొని రాజకీయ, డీఎస్సీ అధికారుల వెంటపడి సాధించేవరకు మడమ తిప్పకుండా పనిచేసినందుకు వివిధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు భాస్కర్ రెడ్డి, విద్యాసాగర్, రవి, అదేవిధంగా నూతనంగా ఫిజికల్ డైరెక్టర్లుగా పదోన్నతి పొందిన ఇమామ్ కరీం ( నల్లగొండ), సదమస్తుల రమణ ( నిజామాబాద్), పాండురంగా రెడ్డి గారు (మేడ్చల్), అజీజ్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపి ఆపరేటర్ ట్రైనీ పోస్టులు 60 నుండి వందకు పెంపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి మణుగూరు ఏరియా లో ఖాళీగా ఉన్న కేటగిరీ 5 ఈపి ఆపరేటర్ ట్రైనీ పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫికేషన్లో ఉన్న 60 పోస్టులను 100 కు పెంచడం జరిగిందని సెక్యూరిటీ జిఎం, పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్సి జిఎం(ఎఫ్ఏసి) బిఆర్ దీక్షితులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మణుగూరు ఏరియాలో పని ఖాళీగా వున్న కేటగిరీ 5 ఈపి ఆపరేటర్ ట్రైనీ ఉద్యోగాలను 60 పోస్టుల నుండి 100 పోస్టులకు పెంచామని, ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూన్ 18 నుండి 21 వరకు డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన మొత్తం 828 అభ్యర్థులకు జూన్ 30న కొత్తగూడెం లోని సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించబడునని తెలిపారు. ఈ వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి అసెస్మెంట్ మార్కులు, డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్ష మార్కులు కలిపి, అభ్యర్థుల ఫైనల్ మార్కుల జాబితా అదే రోజు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నోటీస్ బోర్డు నందు ఉంచుతామన్నారు. ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్, స్థానిక అభ్యర్థులకు కేటాయించిన రిజర్వేషన్లను అనుసరించి 100 కేటగిరీ 5 ఈపి ఆపరేటర్ ట్రైనీ పోస్టుల ఖాళీలు భర్తీ చేయబడునని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలన్నీ పూర్తిగా కంప్యూటర్ ద్వారా, మానవ ప్రమేయం ఏ మాత్రము లేకుండా,నిష్పక్షపాతంగా,చట్టబద్ధంగా, తగిన భద్రతా, విజిలెన్స్ ఏర్పాట్ల మధ్య పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అభ్యర్థులు మధ్య దళారుల మాటలను నమ్మి, మోసపోవద్దని సూచించారు. కొద్దిమంది ఉద్దేశ్యపూర్వకంగా సృష్టించే పుకార్లను నమ్మి, అభ్యర్థులు అనవసరమైన అనుమానాలకు,ఆందోళనలకు గురికావద్దని సూచించారు. ఎంపిక మొత్తము పూర్తిగా మెరిట్ ఆధారముగా నిర్వహించబడునని, ఈ ప్రక్రియలో ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేస్తుంటే, వాటి ఆధారములతో కూడిన సమాచారము ఏదైనా లభిస్తే వెంటనే సింగరేణి ఉన్నతాధికారులకు గాని, విజిలెన్స్ అధికారులకు గాని తెలియజేస్తే, వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ నందు పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ, రాష్ట్రానికి చెందిన పాములపర్తి వెంకట నరసింహారావు బహుభాషా కోవిదుడని, 1957లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి నరసింహారావు రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందించారని తెలిపారు. 1991 ఆర్థిక సంక్షోభ సమయంలో రాష్ట్రం దివాలా తీయకుండా రక్షించడానికి, మన్మోహన్ సింగ్ ను ఆర్థిక మంత్రిగా నియమించడం జరిగిందన్నారు. పివి నరసింహారావు దేశానికి 9వ ప్రధానిగా 1991 నుంచి 1996 కొనసాగారని, బాబ్రీ మసీద్ కూల్చివేత సమయంలో ఆయనే ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, నెరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, ఎండి జమీల్, కనకం రాజు, సునీల్ కుమార్, ఎండి పాషా, అందుగుల లక్ష్మణ్, ఎర్ర రాజు, రామకృష్ణ, నర్సోజి, చేగుంట శంకరయ్య, సట్ల సంతోష్, సుద్దాల రాజ్ కుమార్, విజయ్, రాయబారపు కిరణ్, గణేష్, తిరుపతి, బీరయ్య, సతీష్, శ్రీనివాస్, రాజు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ లో సత్తా చాటిన నిజామాబాద్ వైద్య విద్యార్థులు

**శ్రీసూర్య, అబ్దుల్ రఫీ లను ప్రశంసించిన**

**సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం

జూన్ 22, 23న జరిగిన రాష్ట్రస్థాయి మానసిక వైద్యుల సదస్సులో భాగంగా నిర్వహించిన క్విజ్ లో నిజామాబాద్ వైద్య విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో భాగంగా వైద్య విద్యార్థులైన శ్రీసూర్య, అబ్దుల్ రఫీ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించారు. ఈ క్విజ్ లో రాష్ట్రంలోని సుమారు 35 వైద్య కళాశాలల విద్యార్థులతో వీరు పోటీపడ్డారు. వీరు బెంగళూరులో జరిగే సౌత్ జోన్ క్విజ్ కు తెలంగాణ తరపున ఎంపికయ్యారు. వీరిని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ శివప్రసాద్, మానసిక వైద్యులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెడ్ బాడీ ఫ్రీజర్ల అందజేత







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా గ్రామాలలో వ్యక్తి చనిపోతే రెండు మూడు రోజులు నిల్వ ఉంచడం కష్టమైన సమయంలో డెడ్ బాడీ ఫ్రీజర్ లు ప్రజలు వినియోగించుకోవాలని, వ్యక్తి మరణిస్తే శవాన్ని భద్రపరచేందుకు డెడ్ బాడీ ఫ్రీజర్ లు ఎంతగానో ఉపయోగపడతాయని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 18 డెడ్ బాడీ ఫ్రీజర్ లను బోధన్ డివిజన్ లోని పలు గ్రామాలకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ మాట్లాడుతూ... మృతి చెందిన వ్యక్తుల తాలూకు కుటుంబీకులు, బంధువులు చివరి చూపులు చూసేందుకు వీలుగా డెడ్ బాడీ ఫ్రీజర్ లు అందుబాటులోకి రావడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో వీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో18 డెడ్ బాడీ ఫ్రీజర్ లను పంపిణీ చేశామన్నారు. ప్రాజెక్టు చైర్మన్ లయన్ నాగరాజు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో డెడ్ బాడీ ఫ్రీజర్ల కొరత ఉందన్నారు. స్థానిక లైన్స్ క్లబ్ లు,అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అందించిన ఆర్థిక సాయంతో వీటిని కొనుగోలు చేశామన్నారు. ఒక్కొక్క ఫ్రీజర్ విలువ సుమారు60 వేల వరకు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో డెడ్ బాడీ ఫ్రీజర్ ల ను అన్ని గ్రామాలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, వై. శ్రీనివాసరావు, సూర్యనారాయణ, గంగారెడ్డి, మనోజ్ కుమార్, కదంప్రకాష్ రావు, కాశినాథ్, జిల్లాలోని పనులు లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కేకే 5 గనికి వెళ్లే రోడ్డును అందుబాటులోకి తేవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనికి వచ్చే రహదారిని వెంటనే అందుబాటులో తీసుకురావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కేకే 5 గని కార్మికులను కలిసి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని, అదేవిధంగా గనికి వచ్చే రహదారిని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గని కార్మికులు గనికి వచ్చే జివిటిసి ముందు కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు అందుబాటులోకి రాకపోవడంతో కార్మికులు పక్కనగల మట్టి రోడ్డు వెంబడి రావడానికి, వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, వర్షానికి ఆ మట్టి రహదారి బురదమయం కావడం తో మరింత ఇబ్బంది కలుగుతుందని, రాత్రిపూట విధులకు వచ్చి, వెళ్లే కార్మికులకు నరకయాతన అనుభవిస్తున్నారని, దానిని వెంటనే సరి చేయాలన్నారు.

## విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆద్వర్యంలో దివంగత జర్నలిస్టు విఠల్ వ్యాస్ 4వ వర్ధంతి సందర్భంగా నిజామాబాదు రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, డాక్టర్ దన్పాల్ వినయ్, డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ భరత్ హాజరై రక్తదానం ఆవశ్యకతను వివరించారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని వారు సూచించారు. షుగర్ కంట్రోల్ ఉన్న వారు సైతం రక్తదానం చేయవచ్చన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ నిర్వాహకులను వారు అభినందించారు. ఈ సందర్భంగా 15 మంది యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, ఆర్ అండ్ బి డీఈ శ్రీమన్నారాయణ, రెడ్ క్రాస్ చైర్మెన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్,నిజామాబాదు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, టియూడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొబ్బిలి నర్సయ్య, జస్ట్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జిల్కర విజయానంద్,చింతల గంగాదాస్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ మామిడాల మోహన్, విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ కోశాధికారి, జమాల్పూర్, ఈశ్వర్, ఉపాధ్యక్షులు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ కీర్తి, కార్యవర్గ సభ్యులు గణేష్, గౌతం, వినయ్, సలహాదారులు పాకాల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-06-24)ff_times of varha main (13-2).qxd 6/29/2024 6:21 AM Page 4





## చేగుంట లో రెండు లారీలు ఢీకొని ఐదుగురు మృతి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి చేగుంట

మెదక్ జిల్లా చేగుంటలో ఘోర రోడ్డు ప్రమాదం (రోడ్ ఆక్సిడెంట్ ) జరిగింది. వడియారం వద్ద బైపాస్ రోడ్డుపై రెండు లారీలు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు శుక్రవారం ఉదయం బైపాస్ రోడ్డులో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. దీంతో వెనుక లారీ డ్రైవర్‌తోపాటు క్యాబిన్‌లో కూర్చున్న ఐదుగురు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉన్నదని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బయటకెళ్తే భయపెట్టిస్తున్న గ్రామ సింహాలు..





టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ మహిధర వెంచర్ లో శుక్రవారం విశాల్(8) అనే బాలుడి పై కుక్కలు దాడి చేయగా మృత్యువాత పడ్డాడు. బాలుడి మృతితో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత మూడు నెలల క్రితం పాపన్నపేటలో ఒకేరోజు 8 మంది కుక్కల దాడిలో గాయపడ్డారు. గతంలో పాపన్నపేట ఠాణాలో విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు కానిస్టేబుల్ కుమారుడుపై దాడి చేసి కంటిని తీవ్రంగా గాయం చేశాయి. ఎల్లాపూర్ లో గొల్ల సత్తయ్య కు చెందిన 20 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోయాయి. గ్రామాల్లో చోరీలు జరగకుండా కాపలాగా ఉండే గ్రామ సింహాలు కాలానుగుణంగా మార్పులు రావడంతో మాంసం వ్యర్థాలు తినడానికి అలవాటు పడ్డాయి. చివరకు మాంసం వ్యర్థాలు దొరక్కపోతే పశువులు మేకలు, గొర్రెల తో పాటు చంటి పిల్లల పై దాడులు చేస్తున్నాయి. మెదక్, సంగారెడ్డి జిల్లాలో వీధి కుక్కల సంచారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో మాంసం విక్రయ దుకాణాలు ఉన్నాయి. ప్రతిరోజు దుకాణాల్లో వెలువడే మాంసం వ్యర్థాలను నిర్వాహకులు నిర్లక్ష్యంతో ఎక్కడపడితే అక్కడే పడేస్తున్నారు. దీంతో వాటిని తినడానికి వీధి కుక్కలు అలవాటు పడడంతో వీధుల్లో తిరిగే అలవాటు మానుకొని కేవలం మాంసం దుకాణాల వద్దే వ్యర్థాల కోసం వేచి ఉంటున్నాయి. మాంసానికి అలవాటు పడి క్రూరంగా మారుతూ... మనుషులపై ఇష్టం వచ్చినట్టు దాడి చేస్తున్నాయి. దాడులతో ప్రజలు జంకుతున్నారు..వీధి కుక్కలకు భోజన వ్యర్థాలు దొరకకపోవడంతో గ్రామ శివారులలో పడేసిన మాంసం వ్యర్థాలకు అలవాటు పడ్డాయి. దీంతో రాత్రి వేళల్లో గ్రామాల్లో దొడ్లలో కట్టేసిన మేకలు, గొర్రెలు, పాడి పశువులపై దాడులు చేస్తున్నాయి. ఇక పిల్లలు, వృద్దులు ఒంటరిగా గ్రామాల్లో తిరగాలంటే తీవ్ర భయాందోళన చెందుతున్నారు. కుక్కల మంద ఎక్కడ దాడి చేసి గాయపరుస్తాయోనని బెంబేలెత్తుతున్నారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక నెలలోనే వందల సంఖ్యలో కుక్క కాటు కేసులు నమోదవుతున్నాయి. ఇక పశు వైద్య కేంద్రాల్లో నమోదైన కుక్కకాట్లకు గురైన పశువులు, మేకలు, గొర్రెల సంఖ్య కూడా ఎక్కువే. ఇదే విధంగా వీధి కుక్కల మందలు కొనసాగితే పసిపిల్లలు, వృద్దులపై దాడులు చేసి చంపేసే దుస్థితి వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. వీధి కుక్కలకు రేబీస్ టీకాల నివారణ మందులు వేయకపోవడంతో అవి కరిస్తే రేబీస్ వ్యాధి సోకే ప్రమాదం ఉంటుంది. పిల్లలను ఒంటరిగా పంపాలంటే జంకుతున్నాం. అంగన్వాడీ కార్యకర్త, మెదక్ పిల్లలను ఇంటి వద్ద నుంచి అంగన్వాడీ కేంద్రాలకు, కేంద్రాల నుంచి ఇండ్లకు ఒంటరిగా పంపాలంటే భయమేస్తోంది. కేంద్రాలకు వచ్చే పిల్లలు, గర్భిణులపై వీధి కుక్కల గుంపులు దాడులు చేస్తాయేమోనని నిత్యం భయంగా ఉంటుంది. అధికారులు స్పందించి వీధి కుక్కలను నియంత్రించకపోతే పెను ప్రమాదాలు సంభవిస్తాయి.

# ఘనంగా పీవి నరసింహ రావు జయంతి వేడుకలు...



దివంగత ప్రధాని పివి నీ స్ఫూర్తిగా తీసుకోవాలి

బహుభాషా కోవిదుడు పీవీ ఎందరికో ఆదర్శం

ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దిన జ్ఞాని

బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు పీవీ అపర చాణక్యుడు

### కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు అమోఘమైన తెలివితేటలకు నిదర్శనమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కె పి హెచ్ బి కాలనీలో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఉద్ధరించి, దేశం ఈ నాడు ఇంత గొప్ప ఆర్థికశక్తిగా వెలుగొందడానికి పునాదులు వేసిన అపర చాణుక్యుడు అని కొనియాడారు. ఇహలోక బంధాలన్నీ వదిలేసి, కుర్తాలం పీఠాధిపతిగా వెళ్దామని సిద్ధపడుతున్న తరుణంలో దేశమాత పిలుపు వచ్చిందన్నారు. ఎంత మందో అధికార పీఠం కోసం అర్రులు చాస్తున్న వేళ, తనొచ్చి ప్రధాన పదవి పీఠాన్ని అధిష్ఠించారని అన్నారు. ఒక మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ళ పాటు విజయవంతంగా నడపడంలో అనేక సవాళ్ళు, ఆటుపోట్లు, అపనిందలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. పదవిలో ఉండగానే, కోర్టు ఖర్చు కోసం, ఇల్లు కూడా అమ్ముకున్న స్థిత ప్రజ్ఞుడని కొనియాడారు. హంగూ, ఆర్భాటం, ఆడంబరం, అతిశయం, ప్రచార యావ లేని నిరాడంబర, రాజనీతిజ్ఞుడని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు లాంటి గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రజితమ్మ, జోజమ్మ, బి సంజీవరావు, మేకల మైకల్, బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, మాజీ వార్డు సభ్యురాలు మనీ అమ్మ ,వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ఫణీంద్ర కుమార్ ,బాబ్జి కుమార్, నాగమల్లేశ్వరరావు లుంగీ రాజు ,రాజు ముదిరాజు, శేషగిరిరావు, సూరిబాబు, కొమ్ము బాబు, తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డెక్కిన విద్యార్థులు..

### ఉపాధ్యాయుల నియమించాలని డిమాండ్



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని మెదక్ జిల్లా చిన్న శంకరపేట్ గ్రామం శాలిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు(స్టూడెంట్స్),తల్లిదండ్రులు(పేరెంట్స్)రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డుపైనే వంటవార్పు చేసి ప్రభుత్వానికి నినాదాలు చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు వచ్చేవరకు రోడ్డుపై నుంచి జరిగేది లేదంటూ భీష్మించుకుని రోడ్డుపై కూర్చున్నారు. శాలిపేట ప్రాథమిక(ప్రైమరీ ), ఉన్నత పాఠశాల(హై స్కూల్స్) లో ఇద్దరు మాత్రమే స్కూల్ అసిస్టెంట్లు (స్కూల్ అసిస్టెన్స్ )ఉన్నారని,విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరని వాపోయారు. ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యాబోధన సక్రమంగా కొనసాగేటట్టు చూడాలని గవలపల్లి, రామాయంపేట రోడ్డుపై ప్లకార్డులతో నిరసన తెలిపారు.

## ముగిసిన ఎడపల్లి తైబజార్ వేలం పాట...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తక్కువ ధర వచ్చిందని వాయిదా పడ్డ తైబజార్ వేలం పాట శుక్రవారం ముగిసింది. ఎడపల్లి మండల కేంద్రంలోని వారాంతపు సంత తైబజార్ కు గ్రామపంచాయతీ కార్యాలయంలోని ఆవరణలో శుక్రవారం ఎంపీడీఓ శంకర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ మేరకు నవిపేట్ కు చెందిన ముజారిద్దీన్ 4లక్షల 40వేల రూపాయలకు వేలంపాటలో తైబజార్ ను దక్కించు కున్నాడు. గతవారం రోజుల క్రితం డీఎల్ పిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో తక్కువ ధరను కోట్ చేయడంతో వేలం పాటను శుక్రవారంకు వాయిదా వేశారు. శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో ఇద్దరు కాంట్రాక్టర్లు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొనగా 4లక్షల40 వేలకు ముజారిద్దీన్ టెండర్ ను దక్కించు కున్నారు. ఈ తైబజార్ 9నెలలు మాత్రమే అని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. కార్యదర్శి నాగరాజు వేలంపాట నిర్వహించారు.

## వైద్య సేవలందిస్తున్న ఆశాలకు పరీక్షలా...?

ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి

పారితోషకం లేని బీసీజి సర్వే నిలిపివేయాలి

సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

ఫిక్స్ వేతనం 18000 చెల్లించాలి

ప్రతినెల 2వ తేదీలోపు పారితోషికాలను చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు మళ్ళీ పరీక్షలు నిర్వహించడం ఏంటని ప్రశ్నిస్తూ ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐడియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సమస్యల పైన డిఎంహెచ్ఓ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ పారితోషకం లేని బీసీజీ సర్వే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడలేని జిల్లాలో ప్రయోగాత్మకంగా బీసీజీ సర్వే పేరుతో కొత్త సంస్కరణ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఉన్న పనులు చేయడానికి సమయం, శక్తి సరిపోవటం లేదని, కొత్త కొత్త సంస్కరణలు రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఎగ్జామ్ విధానాన్ని, బీసీజీ సర్వే విధానాన్ని అమలు చేయాలని ఆశా కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆశా కార్యకర్తలు గత 19 సంవత్సరాలుగా గ్రామాల్లో బస్తీల్లో బీపీ, షుగర్, థైరాయిడ్, మాతా శిశు సంరక్షణ, కరోనా వంటి విపత్కర అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుండి పనిచేస్తున్నారన్నారు. నేషనల్ హెల్త్ ఆర్గనైజేషన్ వీరిని హెల్త్ గ్లోబల్ లీడర్ గా గుర్తించారని, అలాంటి స్కిల్ ఆశా కార్యకర్తలకు మళ్లీ నూతన ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకురావడం చాలా శోచనీయం అన్నారు. ఈ ప్రవేశ పరీక్ష పెట్టడం వల్ల ఆశా కార్యకర్తల్లో భయాందోళనలుకు గురవుతున్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక, జిల్లా ఉపాధ్యక్షులు లలిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే మందుల సామేల్

జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామపంచాయతీలో నూతన మహిళా సమైక్య భవనము గ్రంథాలయం భవన, పాఠశాల టాయిలెట్స్ కు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు భాగస్వాములైనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. మహిళలకు అవకాశం ఉన్నందున మహిళా సమైక్య భవనాన్ని మండల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ గ్రామశాఖ అధ్యక్షులు గుండగాని సుధాకర్, ఓరుగంటి సత్యనారాయణ , చింతకుంట వెంకన్న, మురళి, పెండం రామ్మూర్తి గుండ గాని మహేందర్ గౌడ్ తొట్ల శ్రీనివాస్ గౌడ్, దాయం ఝాన్సీ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, రుద్ర రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తుల్లో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గంలో ఖరీఫ్ సాగుకు అన్నదాతలకు విద్యుత్ శాఖ అధికారుల అలసత్వం శాపంగా మారింది. వరి సాగుకు నీటి అవసరం ఉన్న నేపథ్యంలో పాడైన ట్రాన్స్ ఫార్మర్లను మరమ్మతు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరమ్మతు చేయడానికి 20 రోజులు పైనే సమయం తీసుకుంటున్నారని, పలు చోట్ల డబ్బులు ఇస్తేనే త్వరగా మరమ్మత్తులు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టి సారించాలని రైతుల కోరుతున్నారు

## కూకట్ పల్లి అంజయ్య నగర్ లో సమస్య లపై పర్యటించునున్న ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం అంజయ్య నగర్ లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాదయాత్ర చేయడం జరుగుతుంది. తధానంతరం భరత్ నగర్ కాలనీ ఇతర అనుబంధ కాలనిలు మహేశ్వరి నగర్, శక్తి నగర్, సర్దార్ పటేల్ నగర్, జేపీ నగర్ సంక్షేమ సంఘం నాయకులకు , సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ సభ్యులకు , మహేళా సంఘం,యువజన సంఘం నాయకులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు నమస్తే కాలానికి



సంబంచిన నెలకొన్న సమస్యలు పరిష్కారము నిమిత్తము శనివారం ఉదయం 8.00 లకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాద యాత్ర చేయడము జరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో స్థానిక సమస్య ల గురించి వారి దృష్టికి తీసుకు వచ్చి సంబంధిత అధికారుల దృష్టికి ముఖ్యంగా ప్రధాన రహదారి గురించి మిగితా సమస్యలు పరిష్కారము కోసం శనివారం ఉదయం ప్రతి ఒక్కరు పాల్గొనగలరు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
29-06-2024


## రంఘధాముని చెరువు వద్ద భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు పరిశీలన

**ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె.పి.హెచ్.బి కాలనీ, బాలాజీనగర్, వివేక్ నగర్ లలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, (ఐ.డి.ఎల్) శ్రీ రంగాధముని చెరువు సర్ ప్లస్ నాలా వద్దకు వచ్చే మురుగు నీరు ఓవర్ ఫ్లో కారణంగా పురాతన పైప్ లైన్ల కారణంగా ఔట్ లెట్ పూర్తిగా కుంగిపోవడం వలన బాలాజీనగర్ సంబంధించిన కాలనీలలో భూగర్భ డ్రైనేజీతో ఎదురవుతున్న ఇబ్బందుల కారణంగా నూతన భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ఈఇ సత్యనారాయణ, వాటర్ వర్క్స్ జి.ఎం ప్రభాకర్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలాజీనగర్ డివిజన్ పరిసర ప్రాంతాలలో రోడ్డు మీద నిలిచిపోతున్న వరద నీరుని ప్రస్తుతం నిర్మిస్తున్న పైప్ లైన్ల ద్వారా నేరుగా రంగాధముని చెరువు సర్ ప్లస్ నాలలో కలిసేటట్లుగా ఏర్పాటుచేసి పైప్ లైన్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. చిన్న వర్షానికి కూడా పరిసర ప్రాంతాలలో గతంలో చాలాసార్లు నీరు నిలిచిపోయి పక్కన ఉన్న ఇండ్లలోకి, అపార్టుమెంట్ సెల్లార్ లలోకి నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంతో వరద నీటి సమస్య తొలగిపోయి శాశ్వత పరిష్కారం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, డిఈ ఆనంద్, ఎజిఎం రషీద్, కాంట్రాక్టర్ నరసింహ రెడ్డి, ఇతర సిబ్బంది, జిమ్ గోపాల్, శీలం రమేష్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు...

## నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది

**అంజయ్య నగర్ శ్మశానవాటికను పరిశీలించిన ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర గౌడ్.కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ బస్తీ స్మశానవాటికలో నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను బస్తి నాయకులను కలిసి పరిశీలించారు..ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,నందు, విక్రమ్, యాదయ్య గౌడ్,వినోద్ యాదవ్, చంద్రకాంత్, మురళి, నర్సింహ, ఆంజనేయులు సాగర్, చెన్నయ్య,సుమన్,శివ,రాము,సురేష్,బాలరాజు,శివరాం,రవి తదితరులు పాల్గొన్నారు...

## తప్పిపోయాడనుకున్న యువకుడు శవమై కనిపించాడు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



తప్పిపోయాడనుకున్నా యువకుడు శవమై కనిపించిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపినప్రకారం పూర్తి వివరాలు ఇలాయున్నాయి.మాక్లూర్ మండల మదన్ పల్లి తాండకు చెందిన మెగావత్ ప్రసాద్ కనబడుటలేదని, 08- 06- 2024 న,అతని తండ్రి మెగావత్ లింబ ఇచ్చిన దరకాస్తు పై, మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. ప్రసాద్ కుటుంబ సభ్యులు అనుమానముతో అమ్రాద్ అటవీప్రాంతములో వెతుకు చుండగా, మృతుని బైక్ లభించింది. దీనితో అటువైపు వెల్లిచూడగా చెట్టుకు ఊరి వేసుకొని యుండడముతో, మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటణస్థలానికి పోలీసులు వెల్లి చూడగా మృత దేహం కొల్లిపోయి కనిపించింది. మృతుడు ప్రసాద్ మానసిక స్థితి బాగాలేక అమ్రాద్ అటవీ ప్రాంతములో, వేప చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడని, దీనితో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు.

## సీజ్ చేసిన ఇసుక వేలం ద్వారా విక్రయం

**పత్రిక ప్రకటనలో వెల్లడించిన తహసిల్దార్ శ్రీలత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని భీమ్గల్ మండలం బెజ్జోరా గ్రామంలోని కప్పల వాగులో సీజ్ చేసిన ఇసుక డంప్ ను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేలంపాట నిర్వహించి విక్రయించడం జరిగిందని తహసిల్దార్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భీంగల్ పట్టణానికి చెందిన జంబుక నరేష్ అనే వ్యక్తి వేలంలో పాల్గొని రూ.21,000 వేలంపాడి ఇసుక డంపు దక్కించు కున్నారని వివరించారు. కప్పల వాగులో అక్రమంగా ఇసుక డంపు నిల్వ చేశారని సమాచారం అందిన వెంటనే ఈ నెల 25వ తేదీన తనతోపాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి ఆ ప్రదేశాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సుమారు 30 నుంచి 35 ట్రాక్టర్ లోడ్ ల ఇసుక డంప్ అక్రమంగా నిలువ చేసి ఉండడాన్ని కనుగొని దానిని సీజ్ చేశామని అన్నారు.ఇసుక డంప్ చేసిన ప్రదేశంలో నలుగురు వీఆర్వోలను నియమించగా, వారు రాత్రంతా పర్యవేక్షణ జరిపారని తహసిల్దార్ తెలిపారు. ఆ మరుసటి రోజు అనగా ఈ నెల 26వ తేదీన ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేలం పాట నిర్వహించి, అత్యధికంగా రూ. 21,000 వేలం పాడిన జంబుక నరేష్ కు సీజ్ చేసిన ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతించడం జరిగిందని వివరించారు.

# బిఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేసే ప్రయత్నంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు

**అందుకే గత సీఎం కేసీఆర్ ను స్కామ్ ల నుంచి కాపాడుకునే ప్రయత్నంలో పావులు కదుపుతున్నారు**

**నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలేవి..?**

**విచ్చలవిడి ఫీజు వసూళ్లపై అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**దీనిపై నిరసన తెలిపిన ఏబీవీపీ నాయకులపై దాడి పేరుతో కేసులు నమోదు చేయడం అన్యాయం**

**ప్రభుత్వానికి కొమ్ము కాసే యోచనలో ఉంటే జిల్లాను వదిలి వెళ్ళండి..**

**పోలీసు అధికారులకు హింట్**

**పంటలకు సిద్ధమవుతున్న రైతులకు రుణమాఫీ తో పాటు రూ.500ల బోనస్ వెంటనే ఇవ్వాలి**

**రాజ్యాంగాన్ని అవహేళన చేసిన ఓవైసీ క్షమాపణ చెప్పాలి**

**విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారత రాష్ట్ర సమితి పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే ప్రయత్నంలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసి ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాడని, ముఖ్య మంత్రి సిటు కాపాడుకోవడం కోసం గడిచిన ఆరు నెలలలో 11 సార్లు ఢిల్లీకి వెళ్లి సోనియా, రాహుల్ చుట్టూ తిరగడానికే సరిపోయిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన విధ్యుత్ కొనుగోలు కుంభకోనం, కాళేశ్వరం కుంభకోనం, గొర్రెల పంపిణిలో కుంభకోనం, ఫోన్ టాపింగ్ కుంభకోణం లో నుంచి కెసిఆర్ ను కాపాడటానికి, భారత రాష్ట్ర సమితి పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి సోనియాతో రేవంత్ పావులు కదుపుతున్నారని ఆరోపించారు.విద్యారంగాన్ని గాలికి వదిలేయడంతోనే విచ్చలవిడి వసూలు..కీలకమైన శాఖలను రేవంత్ తన దగ్గర పెట్టుకొని విద్యరంగ సమస్యలు గాలికి వదిలి ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలికసౌకర్యల కల్పించలేని దుస్థితి ఉందని, ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాటిపై చర్యలు లెవని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ఇంటిగ్రేట్ స్కూల్స్ నిర్మాణం జరుగుతుందని మరి మన నియోజకవర్గంలో నేటికీ కనీస మౌలిక సౌకర్యాల కల్పన లేదని అన్నారు. విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిస్తే పోలీసులు ఏబీవీపీ కార్యకర్తల పైన దాడి చేసి కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కి గులాంగిరి చేయాలని ఆలోచనతో ఉంటే జిల్లా విడిచిపెట్టి వెళ్ళండి అని హెచ్చరించారు. ఇకపోతే రేవంత్ హెూం శాఖను దగ్గర పెట్టుకొని రాష్ట్రంలో శాంతి భద్రత పైన దృష్టి పెట్టకుండా ప్రశ్నించే గొంతును అణచివేయాలని చుస్తే ఊరుకోమన్నారు. నిజామాబాదు జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ జూపల్లి కృష్ణ రావు సొంత జిల్లాలో చెంచు మహిళను అతికిరతకంగా మానభంగం చేసిన పరిస్థితిని ప్రస్తావిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎట్లా ఉందంటే మూడు హత్యలు, ఆరు మానభంగాలు అన్నట్లు ఉందని ఆరాధించారు. పార్టీ ఫిరాయింపుల పైన ఉన్న శ్రద్ధ ప్రజలపైన, పాలన పైన ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. 100 రోజుల్లో అమలు చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేయాలేదని, రైతులు వానాకాలం పంటకు సిద్ధం అవుతున్న ఇప్పటివరకు రైతు భరోసా పై క్లారిటీ లేదని, పంట బోనస్ రూ.500 గ్యారంటీకి దిక్కే లేదని ఏద్దేవా చేసారు. రైతు రుణమాఫీ అని చెప్పి కాలయాపన చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రుణమాఫీకి ఎటువంటి షరతులు లేకుండా ఏక కాలంలో రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేయాలనీ భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేసారు. అదేవిధంగా నియోజకవర్గాల విషయానికి వస్తే ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలె అని, మన ఇందూర్ అర్బన్ నియోజకవర్గనికి రేవంత్ ఇచ్చింది గాడిద గుడ్డు అని ఏద్దేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిలిపివేసిందన్నారు, అయితే ఇటీవల జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంఐఎం పార్టీ అధినేత ఒవైసీ పార్లమెంట్ సాక్షిగా జై పాలస్తినా అనడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ దేశ రాజ్యాంగాన్ని అవహేళన చేసిన ఒవైసీ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మునిసిపల్ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కి వినతి పత్రం

**గానుగుబండ గ్రామ కాంగ్రెస్ నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి స్థానిక ఎమ్మెల్యే మందుల సామిల్ కి గానుగు బండ గ్రామ నాయకులు పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీకి కావలసిన గౌడ సంఘం భవన నిర్మాణం, యాదవ సంఘం భవన నిర్మాణం, వడ్డెర సంఘం భవన నిర్మాణానికి ప్రహరీ గోడ నిర్మాణం గురించి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి ప్రహరీ గోడ నిర్మాణం గురించి, అంతేకాకుండా గ్రామంలో కొన్ని సిసి రోడ్ల నిర్మాణాల గురించి ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు , మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, ఎన్ ఎస్ యు ఐ అదక్షులుహొపాటింజి ,గ్రామ శాఖ సీనియర్ నాయకులు పోలేపాక సుదర్శన్‌హొల అధ్యక్షతన నితిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీను, జక్కుల లింగయ్య, యూత్ అధ్యక్షులు పంజాల సంతోష్ , పోలేపాక అంజయ్య, గుండ గాని సోమయ్య ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీల సీజ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులో బోధన్,నిజామాబాద్ ప్రధాన రహదారిపై సాటాపూర్ గేట్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ....అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం ఉదయం సాటాపూర్ గేట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా ఏపీ36 టీఏ3574, ఏపీ03 టిడి 3259, ఎంపీ40 జిఏ0411నంబర్లు గల లారీలలో అక్రమ ఇసుక రవాణా ఉదంతం చూసిందన్నారు.ఇసుక రవాణాకు సంబంధించిన వే బిల్లులను తనిఖీ చేయగా అవి నకిలీ పత్రాలుగా గుర్తించటం జరిగిందని ఎస్సై తెలిపారు. లారీలని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ లారీ ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతంలో సైతం అక్రమ ఇసుక లారీలను పట్టుకొని సీజ్ చేసిన ఉదంతంలో స్థానిక తహసీల్దార్ ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి ఇసుకను స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇసుకను డంప్ చేయాల్సి ఉండగా కేవలం ఫైన్ లు కట్టించుకొని లారీలను వదిలి వేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరికి ఒక రూలు మరొకరికి ఇంకో రూలా అంటూ పలువురు విమర్శిస్తున్నారు.

## ఎల్లమ్మచెరువు వద్ద పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు సర్ ప్లస్ నాలా వద్దకు రెండు కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉషా ముళ్ళపూడి ప్రధాన రహదారిలోని శుభోదయ కాలనీ పరిసర ప్రాంతాలలో రోడ్డు మీద నిలిచిపోతున్న వరద నీరుని ప్రస్తుతం నిర్మిస్తున్న పైప్ లైన్ల ద్వారా నేరుగా ఎల్లమ్మచెరువు సర్ ప్లస్ నాలలో కలిసేటట్లుగా ఏర్పాటుచేసి పైప్ లైన్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. చిన్న వర్షానికి కూడా గతంలో చాలాసార్లు ఇండియన్ బ్యాంక్ వద్ద నీరు నిలిచిపోయి పక్కన ఉన్న ఇండ్లలోకి, అపార్టుమెంట్ సెల్లార్ లలోకి నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ భూగర్భ పైప్ లైన్ నిర్మాణంతో వరద నీటి సమస్య తొలగిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, నజీర్, మోజెస్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా భవన్‌లో ఇసుక మాఫియా పై ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని ఆయా మండలాలలో అక్రమంగా ఇసుకను ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని,రోజుకు కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానాకు ఇసుక బకాసురులు గండి కొడుతున్నారు.వారిపై చర్యలు తీసుకొని బాన్సువాడ డివిజన్ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని,ఇసుక దళారులతో చేతులు కలిపి నకొందరు ప్రభుత్వ అధికారులపై విచారణ జరిపి,శాఖ పరమైన చర్యలు చేపట్టాలని యువకుడు హైదరాబాదులోని అంబేద్కర్ ప్రజా భవన్ లో ఫిర్యాదు చేశారు.

TIMES OF VARTHA (29-06-24)ff_times of varha main (13-2).qxd 6/29/2024 6:22 AM Page 6



# ఇసుకలో మొక్క జొన్న కంకుల రోస్టింగ్..

**ఎడపల్లి శివారులో డిఫరెంట్‌గా మొక్కజొన్న కంకుల అమ్మకం...**

**రోస్టింగ్ మక్క కంకులకు బలే ఆదరణ...**

**వైవిధ్యం చాటుతున్న అంబం గేటువాసి...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







మొక్కజొన్న మన దేశంలో విరివిగా అన్ని కాలాల్లోనూ దొరుకుతుంది. మొక్కజొన్నని రకరకాలుగా తింటారు. ఉడకపెట్టుకొని, కాల్చి, స్వీట్స్, హాట్స్, కూరలు, గార్నిష్..ఇలా రకరకాలుగా మనం మొక్కజొన్నని తింటాము. చాలా మంది మొక్కజొన్నని తినడానికి ఇష్టం చూపిస్తారు కూడా.మొక్కజొన్న తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇప్పుడు మొక్క జొన్న కంకుల సీజన్ మొదలైంది.రోడ్ల ప్రక్కన వెలసిన దుకాణాల్లో అమెరికాన్ కార్న్,సాధారణ మక్కా బుట్టలను నీళ్లలో ఉడికించి అమ్మడం పరిపాటైంది.కానీ ఎడపల్లి మండల కేంద్రం శివారులో ఓ వ్యక్తి మాత్రం డిఫరెంట్‌గా మొక్క జొన్న పొత్తులను అమ్ముతూ ఆదరణ పొందుతున్నాడు. అంబం(వై) గేటుకు చెందిన అబ్బయ్య అనే వ్యక్తి ఎడపల్లి శివారులోని బోధన్ నిజామాబాదు ప్రధాన రహదారిపై తెలంగాణా రాష్ట్ర గురుకుల పాఠశాల వద్ద మొక్క జొన్న కంకులను వైవిధ్యంగా ఇసుకలో కాల్చుతో అమ్మకాలు కొనసాగిస్తున్నాడు.

అందరూ కర్ర బొగ్గులతో కాల్చి అమ్ముతుండగా, అబ్బయ్య మాత్రం మొక్క జొన్న కంకులను ఇసుకలో కాలుస్తూ అమ్మకాలు కొనసాగిస్తున్నాడు.ఇలా ఇసుకలో కాల్చడం వల్ల మొక్కజొన్నలో ఉండే విటమిన్లు, ప్రొటీన్లు వ్యర్థం కాకుండా శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుందని అబ్బయ్య తెలుపుతున్నారు.ఇసుకలో కాల్చిన మక్క బుట్టలను ఒక్కింటికి రూ.20 చొప్పునఅమ్మకాలు జరుపుతున్నామని దీనికి మంచి గిరాకీ ఉందని ఆయన అంటున్నారు. ఇసుకలోకాల్చిన మక్క బుట్టలతో మనశరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందన్నారు. జంక్ ఫుడ్స్ కి బదులుగా మొక్కజొన్న గింజలను స్నాక్స్ గా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని, మొక్కజొన్నలో ఎక్కువగా పీచు పదార్థం ఉంటుందని అన్నారు. ఇది జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే ఈ పీచుపదార్థం పేగులలో పేరుకుపోయిన మలాన్ని తేలిక పరచి మలబద్ధకం సమస్యను నిర్మూలిస్తుందని తెలిపారు.మక్క బుట్టలను బూరుతో సహా ఇసుకలో వేయించడం వల్ల మొక్కజొన్న గింజలలో ఐరన్ ,కాపర్,ఫాస్పరస్,మెగ్నీషియం ఎముకలు గట్టి పడేందుకు కావలసిన పోషకాలు అలాగే ఉంటాయని శక్తి పుష్కలంగా లభిస్తుందని, రుచికూడా చాలా బాగుంటుందని అన్నారు.ఈ మొక్కజొన్నలు ఎక్కువగా తింటే జలుబు,దగ్గు, వంటి సమస్యలు తగ్గిస్తుందని పేర్కొన్నారు.


## బాలుడు అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఓ బాలుడు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యం అయినా సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎల్బీనగర్ ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా కైస్ బుగ్గ గ్రామం వడ్డెర కులానికి చెందిన పల్లపు.రజిత, దేవరాజ్ భార్య భర్తలు. బ్రతుకుతెరువు నిమిత్తం హైదరాబాద్ నగరానికి వచ్చి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ బైరమాలగూడలో కుటుంబ సభ్యులతో కలసి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో గురువారం రాత్రి భోజనాల ముగించుకొని నిద్రకు ఉపక్రమించారు.మరుసటి రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు మెలుకువ వచ్చి చూడగా తమ కొడుకు పల్లపు జగదీష్ (16) కనిపించలేదు. దీంతోపాటు తన తండ్రి మొబైల్ ఫోన్,2వేల రూపాయల నగదు లేకపోవడం తల్లిదండ్రులు గమనించారు. పరిసర ప్రాంతాల్లో ఇరుగుపొరుగు ఇళ్లల్లో బంధువుల ఇళ్లల్లో ఎంత వెతికినా బాలుడి ఆచూకీ లభించకపోవడంతో వారు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎల్బీనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎల్బీనగర్ ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో రోడ్లు మరమ్మతులు



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో పలుచోట్ల రోడ్లు గుంతల మయం కావడంతో దీని పట్ల స్థానిక ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చొరవతో రోడ్డు మరమ్మతులు జరిగాయి. ఖలీల్ వాడిలో హాస్పిటల్స్ తో నిత్యం రద్దిగా ఉండే ప్రాంతంలో అత్యవసర సమయంలో అంబులెన్సు వంటి వాహనాలకు, నగర ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా వెంటనే స్పందించి మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. లేని పక్షంలో తన స్వంత నిధులతో రోడ్డు మరమత్తులు చేపిస్తానని తెలుపడంతో వెంటనే స్పందించిన మునిసిపల్ అధికారాలు నగరంలో రోడ్డు మరమత్తులు చేపించారు. ఈ సందర్బంగా నగర ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు.

## అపహరించబడిన ఫోన్లను భాదితులకు అప్పగించిన భువనగిరి రూరల్ పోలీసులు

**ఐఎంఈఐ వివరాలతో ఆధార్ కార్డు పోలీసులకి ఇస్తే పోగొట్టుకున్న ఫోను చేదిస్తాం.**

**భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




మొబైల్ లబ్ధిదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వారా అందించిన సమాచారంతో చేదించగలిగామని భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ తేది02.06.2024 నాటి నుంచీ ఈ రోజు వరకు లబ్దిదారులు రాయగిరి ఎక్స్ రోడ్డు వద్ద కాడా బొర్రా రవి అనే వ్యక్తి తన 20000 రూపాయల ఖరీదైన మొబైల్ వివో యే57 , స్వర్ణగిరి టెంపల్ వద్ద చిలీ రేణుక అనే మహిళా యొక సాంసంగ్ ఖరీదు రూ 22,999 వేలు,వీరవెల్లి గ్రామానికి చెంధీన చిన్నం అంజయ్య అనే వ్యక్తి మొబైల్ పోకో ఖరీదు రూ.18,999లు, వడైగూడెం గ్రామానికి చెంధీన కోలా మల్లేశ్ మొబైల్ మోటోరోలా ఖరీధు రూ.19,999ల మొబైల్ పోవడంతో బాధితులు భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాధు చేశారు. పోగొట్టుకోబడిన మొబైల్ ల వివరాలు పోర్టల్ లో నమోదు చేసి ఐఎంఈఐ నంబర్స్ ఆధారంగా అట్టి మొబైల్స్ ల ఆచూకీ తమ సిబ్బంది కనుగొన్నామని రూరల్ ఎస్సై కలిపారు.. పోగొట్టుకోబడిన మొబైల్స్ ల ఆచూకీ కోసం తమ క్రైమ్ కానిస్టేబుళ్లు జి.చెన్నకేశవులు తో పాటు తాను కృశి చేస్తున్నామని తెలిపారు. ఆజుకి ఆచూకీ దొరకడంతో స్వాధీన పరుచుకున్న మొబైల్లను బాధితులకు అందజేశామని తెలిపారు. . ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఈఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు. భాదితులు పోలీస్ స్టేషన్ కు రాలేని పరిస్థితిలో పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చునని తెలిపారు.

## చౌటుప్పల్ మార్కెట్ కమిటి చైర్మన్ రేసులో బోయ రామ్ చందర్

టైమ్స్ఆఫ్ వార్త–చౌటుప్పల్:



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామనికి చేందిన సినియర్ కాంగ్రేస్ నాయకుడు విధ్యార్థి దశనుంచి పార్టీలో చురుకుగా పాల్గోంటు యువజన కాంగ్రేస్ చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా రాజకీయ ప్రస్తానం మొదలకోని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షనిగా, ప్రధాన కార్యదర్శిగా, అలాగే ఐఎన్ టీయుసీ ఉమ్మడి నల్గోండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రేసిడెంట్ గా, ప్రస్తుతం ఐఎన్ టీయుసీ తెలంగాణ రాష్ట సహయ కార్యదర్శిగా కోనసాగుతున్నడు. గత 35 సంవత్సరాల నుండి కాంగ్రేస్ పార్టీలో చురుకైనా పాత్ర పొషిస్తు, కాంగ్రేస్ పార్టి కార్యకర్తలకు, కార్మికులకు అండగా వుంటు వారి సమస్యల కోసం పొరాడుతూ పార్టీని అభివృద్ధి పదంలో కృషిచేస్తు ముందుకు తీసుకువెళుతున్నాడు. కార్మిక సంఘల యానియన్ లను బలోపేతం చేయడం ప్రతి ఏన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేశాడు. అలాగే పార్టీకి సంబధించిన కార్యక్రమాలలో భాగాంగ, అప్పటి బయట పార్టీ వారు అనేక అక్రమ కేసులు పేడుతే జైలుజీవితం సైతం అనుబవించినాడు. నాటి నుండి నేటి వరకు పార్టీ మారకుండా క్రమశీక్షణ గల కార్యకర్తగా పనిచేస్తున్న బోయ రామ్ చందర్ కు మార్కట్ కమిటి చైర్మన్ గా పార్టీ హైకమాండ్ ఆలోచన చేసి అవకాశం కల్పించాలని, త్వరలో రాష్ట ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కోమటి రెడ్డి వెకంట్ రెడ్డి, ఉత్తమ్ కూమార్ రెడ్డి, స్థానిక ఎంపి చామల కీరణ్ కూమార్ రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుభం అనిల్ రెడ్డి, వేముల విరేశంల ద్వార చౌటుప్పల్ మార్కట్ కమిటి చైర్మన్ అవాకాశం ఇవ్వలని ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు, స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

## రెట్టించిన ఉత్సాహంతో పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)..

ఆరా తీస్తుండడంతో నాయకులు సంబురపడుతున్నారు. జై కేసీఆర్ జై తెలంగాణ నినాదాలతో ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం మారుమోగిపోతున్నది.

**నిజామాబాద్ నేతలతో కేసీఆర్ ప్రత్యేక భేటీ**

ఉమ్మడి నిజామాబాద్ నేతలతో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. శుక్రవారం తన వ్యవసాయ క్షేత్రంలో మాజీమంత్రితో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జీవన్‌రెడ్డి, జాజాల సురేందర్, హన్మత్‌షిండే సమావేశమయ్యారు. జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ ఆటోలపై చర్యలు చేపడితే జేటిసి రమేష్‌పై యూనియన్ అధ్యక్షుడి దాడి

- నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టిఏ కార్యాలయంలో పెన్ డౌన్ స్ట్రైక్
- 2001లో రద్దైన ఆర్‌టిఏ ఎజెంట్ల వ్యవస్థపై చర్యలు లేవి
- రాజకీయ నాయకుల మద్దతుతో 23 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఏజెంట్ల వ్యవస్థ?
- ఉన్నత అధికారుల మద్దతు లేకపోవడంతో నిత్యం దాడులు, అవమానాలను ఎదుర్కొంటున్న దిగువ స్థాయి సిబ్బంది
- జిల్లాల ఆర్‌టిఏ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం భద్రత కల్పించాలి?
- తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిఏ ఐదవ జోన్ అధ్యక్షులు కే.సుదర్శన్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు కాలం చెల్లిన ఆటోలు స్క్రాప్‌కు పోయినట్లు తెలంగాణ ట్రాన్స్‌ఫోర్ట్ శాఖలో నమోదైయితేనే హైదరాబాదు లాంటి మహానగరంలో కొత్త ఆటో రిక్షాలకు రిజిస్ట్రేషన్ అవుతాయని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ శాఖ ఐదవ జోన్ అధ్యక్షులు కే.సుదర్శన్ టైమ్స్ ఆఫ్ వార్తతో శుక్రవారం తెలిపారు. గురువారం ఖైరతాబాద్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో పనిచేస్తున్న జేటీసీ రమేష్ పై ఆటో రిక్షా యూనియన్ల అధ్యక్షుడు దాడి చేసినందుకు నిరసిస్తూ రాష్ట్రం లోని ఆర్‌టిఏ కార్యాలయాల్లో నల్ల బ్లాడ్జీలు ధరించి శుక్రవారం అధికారులు సిబ్బంది నిరసనలు తెలిపారు. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్‌టిఏ కార్యాలయంలో ఆయన టైమ్స్ ఆఫ్ వార్తతో మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్లతో నడుస్తున్న ఆటోలను ఆర్‌టిఏ అధికారులు చర్యలు చేపడితే వారిపై దాడులు చేయటం అమానుషమని సుదర్శన్ విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2001 రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్‌టిఏ కార్యాలయాల్లో కొనసాగిన ఏజెంట్ల వ్యవస్థ చొరబడి శాఖను విధ్వంసం పాలు చేస్తు దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్న సందర్భాలను గుర్తించి నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ వ్యవస్థను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని సుదర్శన్ వివరించారు. అయినప్పటికీ రాజకీయ నాయకుల మద్దతుతో కొనసాగుతున్న ఏజెంట్లు వ్యవస్థ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కొనసాగుతుండటంతో నిత్యం ఎక్కడో ఒకచోట కిందిస్థాయి సిబ్బందిపై దాడులు జరుగుతున్న ఉన్నత స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న ఉదాసీనత వైఖరి అవలంభించ డంతో నేడు రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న జేటిసి స్థాయి ఉన్నత అధికారులపై ఆటో యూనియన్ అధ్యక్షుడు దాడి చేసే పరిస్థితులు నెలకొన్నాయని కే.సుదర్శన్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఆయా జిల్లా కేంద్రాలలో ఉన్న డిటిఏ కార్యాల యంలో పనిచేసే సిబ్బందికి ఏజెంట్ల వ్యవస్థతో పొంచి ఉన్న ప్రమాదాలు దాడులు, విమర్శల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించాలని ఐదవ జోన్ అధ్యక్షులు కే.సుదర్శన్ విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకచోట్ల రాజకీయ ప్రాబల్యంతో శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారుల చొరవతో విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటుందని ఆయన అన్నారు.



రాష్ట్ర ఆర్‌టిఏ ఐదవ జోన్ అధ్యక్షులు కే.సుదర్శన్

ఈ విషయా లు ఉన్నత స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు తెలిసిన విధి లేని పరిస్థితులలో అన్ ఆర్థరైజెడ్ ఏజెంట్ వ్యవస్థ ఆధిపత్యానికి లొంగి పరిస్థితులకు అనుగుణంగా విధి నిర్వహణ కొనసాగి స్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు 2001లో నిషేధాన్ని గురైన ఆర్‌టిఏ ఏజెంట్ వ్యవస్థ కార్యకలాపాలను కట్టడి చేయకుంటే రాష్ట్రంలోని ఏ ఉన్నత అధికారి అయిన ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయని ఆయన జోస్యం చెప్పారు. తమ శాఖ అధికారులు, కిందిస్థాయి సిబ్బంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాఖకు సంబంధించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలంటే 23 సంవత్సరాల క్రితం నిషేధించబడిన ఏజెంట్ వ్యవస్థ తమ విధినిర్వహణలో జోక్యం లేకుండా చేయాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో, ఆ శాఖ క్యాపిటల్ మంత్రి పొన్నం ప్రభాకర్ రావుతో కోరుతున్నారు. శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, ఎంవిఐ, ఏఎన్‌విఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీ.. ఐదుగురు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మెదక్ జిల్లాలో శు క్రవారం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్ర మాదం చోటుచేసుకుంది. అతి వేగంగా వస్తున్న లారీ ముందు వెళుతున్న మరో లారీని ఢీకొన్న ఘటనలో ఐదుగురు అక్కడిక్కడే మృతి చెందా రు. ఈ ప్రమాదంలో మరో ఐదుగురికి తీవ్ర గా యాలయ్యాయి. ఈ సంఘటన చేగుంట మం డలం, వడియారం బైపాస్ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం 4 గంటలకు చో టుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్ర కారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన మేకల వ్యాపారులు లారీలో సుమారు 450 మేకలను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. మహారాష్ట్ర నుండి హై దరాబాద్ వెళ్తున్న మేకల లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల దాణా తీసుకువెళ్తున్న వెళ్తున్న మరో లారీని అతి వేగంగా ఢీకొంది.

ఈ ఘటనలో లారీలో ఉన్న ఎండి ఇబ్రహిం (21), చిక్వా రాజు (57) , చిక్వ మనీష్ (30), ఎండి షబ్బీర్ (48), ఎం డి జిసన్ (21) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన రమేష్, మహేష్, శుక్లాల్, బుట్టాసింగ్, లాల్ మనీలను హైదారబాద్ గాం ధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న సుమారు 100 వరకు గొర్రెలు చనిపోయాయి. తూప్రాన్ డిఎస్‌పి వెంకట్‌రెడ్డి, రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్, చేగుం ట ఎస్ఐ బాలరాజు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా మేకలను వేరే లారీలో లోడ్ చేసి లారీలను తొలగించారు. మృతదేహాలను తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.